# ఆదిలాబాద్-మంచిర్యాల

# సూర్య

www.suryaa.com

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

బుధవారం 20 నవంబర్ 2024 , పేజీలు 05





## పరిశుభ్రత పాటించడంతో వ్యాధులు దూరం

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి, 19నవంబర్, సూర్య మేజర్ న్యూస్ :**
ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు నివాస ప్రాంతాలు, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడంతో వ్యాధులను



దూరంగా ఉంచవచ్చని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం మరుగుదొడ్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని హాజీపూర్ మండల తహశిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, తహశిల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండేతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డి తప్పనిసరిగా ఉండాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతో వ్యాధులు దరి చేరకుండా ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు. ప్రభుత్వం పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తుందని, గ్రామపంచాయతీలు, పురపాలక సంఘాలలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పారిశుద్ధ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా లబ్దిదారులకు మంజూరైన ప్రొసీడింగ్స్ అందజేశారు.

అనంతరం హాజీపూర్ మండల కేంద్రం, కర్ణమామిడి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లిస్తుందని, సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు అదనంగా 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరుగుతుందని,ఈ నేపథ్యంలో సన్నరకం, దొడ్డురకం వడ్లను వేర్వేరుగా కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. క్వింటాల్ ఏ గ్రేడ్ రకానికి 2 వేల 320 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 300 రూపాయలు చెల్లించడం జరుగుతుందని, రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే సమయంలో నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, కొనుగోలు కేంద్రాలలో రైతుల సౌకర్యార్థం మౌళిక వసతులు కల్పించడం జరిగిందని, కొనుగోలు కేంద్రాలలో తూకం, తేమ యంత్రాలు, త్రాగునీరు, నీడ, గన్ని సంచులు, టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన కళాయాత్ర ప్రచార వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ నవంబర్ 19, సూర్య మేజర్ న్యూస్**
జిల్లాలో నేటినుంచి పర్యటించబోవు ప్రజాపాలన కళాయాత్ర ప్రచార వాహనాన్ని కలెక్టరేట్ ప్రాంగణం నుంచి అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లతో కలిసి కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఏడాది కాలం పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందించిన వివిధరకాల అభివృద్ధి, సంక్షేమ పథకాలపై పట్టణ,గ్రామీణ ప్రాంతాలలో పర్యటించి ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నేటి నుంచి డిసెంబర్ 7వ తేదీ వరకు జిల్లాలోని అన్ని మండలాల్లో ఈ కళాకారుల బృందం పర్యటిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి ఇ. విష్ణువర్ధన్, కళాకారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---

### రక్త దానం

## ప్రాణ దానంతో సమానం

### - రక్తదానం చేసిన కలెక్టర్ రాజర్షి షా

**నార్నూర్ ,నవంబర్ 19 ,సూర్య మేజర్ న్యూస్**
రక్త దానం ప్రాణ దానంతో సమానమని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం మండలంలోని ఝరి పీహెచ్ సీలో గొండ్వాన పంచాయతీ, రాయిసెంటర్, ఉద్యోగుల ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్బంగా కలెక్టర్ రక్తదానం చేశారు. శిబిరంలో 215 యూనిట్లు రక్తం సేకరించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఆపద సమయంలో రక్తదాతలు ముందుకు వచ్చి ప్రాణదాతలు కావాలని కలెక్టర్ అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీ ప్రజల ఐకమత్యంతో రక్తదాన శిబిరం నిర్వహించదంతో అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ యువరాజ్, జిల్లా సార్ మేడి దుర్గ పటేల్, డియంహెచ్ఓ నరేందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, సామాజిక సేవకుడు మెస్రం శేఖర్, మాజీ వాక్ఫ్ బోర్డ్ చైర్మన్ యునుస్ అక్బానీ, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నాగోరావ్, మాజీ వైస్ ఎంపీపీ యోగేష్ మరియు ఆదివాసీ యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రజాపాలన విజయోత్సవాలను జిల్లాలో విజయవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి 19 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**
ప్రభుత్వం ఈనెల 19వ తేదీ నుండి డిసెంబర్ 7వ తేదీ వరకు నిర్వహించ తలపెట్టిన ప్రజాపాలన విజయోత్సవాలను జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయం నుండి సంస్కృతిక కార్యక్రమాల వాహనాన్ని ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు తో కలిసి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై గ్రామాలు, మండలాలు, మున్సిపాలిటీలలో ప్రజలందరికీ తెలిసే విధంగా ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న మహిళలకు ఉచిత బస్సు, రైతు రుణమాఫీ, మహాలక్ష్మి, గృహజ్యోతి, వంట గ్యాస్ రాయితీ, ఉద్యోగాల నియామకాలు, మహిళా శక్తి ఇతర సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే జిల్లా వ్యాప్తంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మంగళవారం నుండి డిసెంబర్ 7వ తేదీ వరకు 19 రోజుల పాటు జిల్లాలోని 15 మండల కేంద్రాలు, 57 గ్రామాలు, 2 మున్సిపాలిటీలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, తహసిల్దార్లు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలిపారు. ఈనెల 23వ తేదీన జిల్లా కేంద్రంలో హైదరాబాద్ నుండి 80 మందితో కూడిన సాంస్కృతిక కళ బృందం ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాలకు హాజరు కానున్నందున తదనగుణంగా అధికారులు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి వై.సంపత్ కుమార్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

బుధవారం 20 నవంబర్ 2024

వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను

# పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్.**

**- గ్రామాల్లో వివిధ శాఖల ఆధ్వర్యంలో నడుస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ.**



**నిర్మల్ నవంబర్ 19, సూర్య మేజర్ న్యూస్**

వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు.మంగళవారం మామడ, లక్ష్మణచందా, దిలావర్ పూర్ మండలాల్లోని కొరిటికల్, దిమ్మదుర్తి, పొన్కల్, టెంబుర్ని, రాచాపూర్ గ్రామాల్లో వివిధ శాఖల ఆధ్వర్యంలో నడుస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా పూర్తిచేయాలన్నారు. వరి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను కల్పించాలన్నారు. అన్ని రకాల రిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే రైతుల నుంచి వారి ఖాతాల్లో డబ్బులు జమ చేసేందుకు గాను వారి వారి ఆధార్, బ్యాంక్ పాస్ పుస్తకాల జిరాక్స్ కాపీలను తీసుకోవాలన్నారు. రైతులతో మాట్లాడుతూ, ప్యాడీ క్లీనింగ్ యంత్రాల ద్వారా వరి ధాన్యాన్ని శుభ్రపరచడం ద్వారా తరుగు రూపంలో నష్టం రాదన్నారు. వరి కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఏవైనా సందేహాలు, ఫిర్యాదులు ఉన్నట్లయితే సహాయ కేంద్రానికి ఫోన్ ద్వారా సంప్రదించవచ్చునన్నారు. రైతుల నుంచి ధాన్యం సేకరించిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియను పూర్తి చేసి రశీదు ఇవ్వాలన్నారు. ధాన్యపు లారీలను వెంట వెంటనే గోదాములకు తరలించాలని తెలిపారు.ఈ తనిఖీల్లో డీఎస్ఓ కిరణ్ కుమార్, పౌర సరఫరాల, రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు, రైతులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణగా విద్యను అభ్యసించాలి

**- మండల విద్యాధికారి రమణారెడ్డి**

**ముధోల్,19నవంబర్, సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థులు క్రమశిక్షణగా విద్యను అభ్యసించాలని ముధోల్ మండల విద్యా ధికారి గోపిడి రమణారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ము ధోల్ లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యా యులు చెప్పే ఆయా సబ్జెక్టులపై పట్టు సాధించాలని తెలియజేశారు. విద్యా ర్థులకు పలు సలహాలు సూచనలను అందజేశారు. అనంతరం పాఠశాలను సందర్శించి రికార్డులు పరిశీలించి, ప్ర భుత్వ గుర్తింపు, విద్యార్థుల సంఖ్య, ఆచార్యుల వారి యోగ్యత,ఫీజు వ సూళ్లు, ఆడిట్, గ్రంథాలయ, ప్రయోగ శాల, క్రీడల వివరాలను ప్రధానాచా ర్యులు సారథి రాజును అడిగి తెలుసు కున్నారు.



గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను

# స్ట్రక్చర్ సమావేశంలో చర్చిస్తాం

**- ఏఐటీయూసీ నాయకులు**

**మందమర్రి, నవంబర్ 19, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి అధికారుల సమక్షంలో ఈ నెల 28 వ తారీకున కొత్తగూడెంలో నిర్వహిస్తున్న స్ట్రక్చర్ సమావేశంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీల డిమాండ్లను యాజమాన్యం ముందు పెట్టి త్వరితగతిన పరిష్కారం చేస్తామని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ భీమనాధుని సుదర్శన్ లు అన్నారు. మంగళవారం ఏరియా వర్క్ షాప్ లో ఏఐటీయూసీ



ఆధ్వర్యంలో పిట్ కార్యదర్శి సిహెచ్ పి శర్మ అధ్యక్షతన నిర్వహించిన ద్వార సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ కొత్తగూడెంలో నిర్వహిస్తున్న స్ట్రక్చర్ సమావేశంలో పాల్గొని సింగరేణి వ్యాప్తంగా నెలకొన్న కార్మిక సమస్యలపై యాజమాన్యంతో చర్చిస్తామని తెలిపారు. కోల్ ఇండియా మాదిరిగా పెర్క్ పై ఇన్కమ్ టాక్స్ యాజమాన్యమే చెల్లించాలని, సొంతింటి కల సాకారం నెరవేర్చాలని. సింగరేణి కార్మికులకు సంబంధించినటువంటి వివిధ సమస్యలపై, అనేక అంశాలపై స్ట్రక్చర్ సమావేశం జరుగునని తెలిపారు. అదేవిధంగా మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయంలో లోకల్ లో ఉండేటటువంటి సమస్యలపై ఏరియా స్థాయి స్ట్రక్చర్ సమావేశం అతిత్వరలో జరుగునని తెలిపారు. ఈ మధ్యకాలంలో సివిల్ డిపార్ట్మెంట్ అధికారులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై క్వార్టర్ల మరమ్మతులపై కాలయాపన చేస్తూ కమీషన్లకు ఆశపడి క్వాలిటీ లేకుండా మరమ్మతులు చేస్తున్నారని ఆరోపించారు. కార్మికుడు ఏదైనా సమస్య చెప్పుకోనికి వస్తే స్పందించకుండా కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే సివిల్ డిపార్ట్మెంట్ అధికారులు క్వార్టర్ల మరమ్మతులపై కాలనీలో ఉన్న వివిధ సమస్యలపై స్పందించి కార్మికులకు సహకరించాలని కోరారు. అనంతరం ఏరియా వర్క్ షాపు సమస్యలపై ధర్నా చేసి, టెక్నీషియన్స్ కి నాణ్యమైన టాపారియా పనిముట్లు ఇవ్వాలని, తదితర సమస్యలపై యాక్టింగ్ డివైజియం కృష్ణారెడ్డికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఏరియా నాయకులు టేకుమట్ల తిరుపతి, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ మల్లులపల్లి వెంకటేశ్వర్లు, తోట వెంకటస్వామి, వర్క్ షాప్ మైన్ కమిటీ సేఫ్టీ కమిటీ సభ్యులు ఎగ్గెటి రాజేశ్వరరావు, మస్కు భూమయ్య, కన్నం వేణు, కొండ్రు వెంకటేష్, సిద్దం శ్రీనివాస్, కన్నబోయిన రాజయ్య, కిరణ్, బైరిపోశాలు, పొన్నం శ్రీనివాస్, కె వెంకట్రావ్, కృష్ణ, రాజేందర్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీలు

**ముధోల్,19నవంబర్, సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన ముధోల్ లోని కంటి ఆసుపత్రి సమీపన పోలీ సులు మంగళవారం వాహనాలను క్షు ణంగా తనిఖీ చేశారు. ముధోల్ మహా రాష్ట్ర సరిహద్దు ప్రాంతం కావ డంతో ఎన్నికల సందర్భంగా సీఐ మల్లేష్ ఆదే శాల మేరకు వాహనాలను తనిఖీ చే శారు. వాహనదారులు కచ్చితంగా డ్రై వింగ్ లైసెన్స్, వాహనాలకు సంబంధం చిన పత్రాలను పరిశీలించారు. మహా రాష్ట్ర ఎన్నికలు ఈరోజుతో ముగియ డంతో అధికారులు ప్రతి వాహనాన్ని తనిఖీలు చేస్తున్నారు. ఎలాంటి మ ద్యం, డబ్బు సరఫరా కాకుండా తని ఖీలు నిర్వహిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.



## లంబాడి గిరిజనులపై పోలీసుల దాడి అమానుషం

**జన్నారం, నవంబర్ 19, సూర్య మేజర్ న్యూస్ :**

వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో రుద్రాల మండలం లగిచర్ల గ్రామం గిరిజన లంబాడీ మహిళలపై పోలీసులు దాడి చేయడం ఎంతవరకు సమంజసం అని లంబాడి హక్కుల జాగృతి సమితి మండల అధ్యక్షులు భాదావత్ సంతోష్ ప్రశ్నించారు.



మహిళలపై చేసిన దాడిని నిరసిస్తూ మంగళవారం లంబాడి సంఘం నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంతోష్ మాట్లాడుతూ రాత్రి వేళలో ఇండ్లకు విద్యుత్ తొలగించి, కనీసం మహిళలని చూడకుండా పోలీసులు విచక్షణ రహితంగా కొట్టారని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దుశ్చర్యా అని అన్నారు. వారిపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని లేకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో కార్యనిర్వాహక అధ్యక్షులు దినేష్ నాయక్, ఉపాధ్యక్షులు బుఖ్య సంతోష్, భగవత్ రాజు, భరత్ నాయక్, బి వి ఎస్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## పులి తిరుగుతుందని దప్పు చాటింపు

**కెరమెరి, సూర్య మేజర్ న్యూస్**

కెరమెరి మండలంలోని పరిసర గ్రామాల్లో పులి సంచరిస్తుందని దప్పు చాటింపు వేయించినట్లు ఇంచార్జ్ ఎస్ఐ అంజయ్య తెలిపారు మంగళవారం బాబేఝరి టోకెన్ మోవడ్ గ్రామాల ప్రజలను



అప్రమత్తం చేశారు ఒంటరిగా బయటికి వెళ్ళొద్దని పులికి ఎలాంటి హాని కలిగించవద్దని పులి వలన హాని కలిగినచో నష్టపరిహారం ఇప్పిస్తా ఎవరికైనా పులి కనిపించినచో పోలీసు మరియు ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## తీసుకున్న లోన్ లు కట్టమని అడిగితే బెదిరింపులకు గురిచేస్తున్నారు

**- బెల్లంపల్లి పట్టణ 6,7వ వార్డు ఆర్ పి రజిత.**

**బెల్లంపల్లి, నవంబర్ 19, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని సుభాష్ నగర్ లో ఆర్పీ రజిత విలేకరులతో మాట్లాడుతు బెల్లంపల్లి పట్టణంకు చెందిన సాజిద్, వాజీద్ అనే ఇద్దరు అన్నదమ్ములు గత కొన్ని నెలల క్రితం లోన్ లు తీసుకున్నారు. తీసుకున్న లోన్లు కట్టడం లేదు, లోన్ కట్టాలని అడిగితే నన్ను బెదిరింపులకు గురిచేస్తూన్నారు. కాల్స్ చేసి నోటికి వచ్చినట్లు భూతులు తిడుతున్నారు. నాపై అనవసరమైన ఆరోపణలు చేస్తు మానసికంగా వేదిస్తున్నారని బెల్లంపల్లి పట్టణం 6వ, 7వ వార్డు ఆర్పీ రజిత ఆరోపించారు. గత కొన్ని నెలలుగా ఏదో రకంగా నన్ను హింసపెట్టడానికి ఎన్నో సార్లు ప్రయత్నం చేశారు. గతనేల గ్రూపులోని మహిళల సంతకాలు ఫోర్జరీ చేసి అధికారులను తప్పుదోవ పట్టించారు. నన్ను మానసికంగా వేదిస్తూ బాధపెడుతున్న వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని, వాళ్ళ వళ్ళ నాకు ప్రాణహాని ఉంది దయచేసి నన్ను వాళ్ళ భారీ నుండి కాపాడాలి అని మాట్లాడారు. మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేసి అనంతరం బెల్లంపల్లి టూ టౌన్ లో ఫిర్యాదు చేశానని అన్నారు.



## విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 19 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు



పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లాలోని వాంకిడి మండల కేంద్రంలో గల గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్నం భోజనం, గదులు, వంటశాల,



మూత్రశాలలు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, పాఠశాలలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాటు చేయాలని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో ఆహారాన్ని అందించాలని, ఆహారం తయారీలో కాజా కూరగాయలు, నాణ్యమైన సరుకులు వినియోగించాలని, కాలం చెల్లిన వస్తువులను వినియోగించినట్లయితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. స్నానపు గదులు, మూత్రశాలలు శుభ్రంగా ఉండాలని, పాఠశాల ఆవరణలో మురికినీరు లేకుండా పర్యవేక్షించాలని, విద్యార్థినులకు శుద్ధ జలాన్ని అందించాలని తెలిపారు. ప్రస్తుతం చలి తీవ్రత పెరుగుతున్నందున విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, వారి అవసరాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రమాదేవి, వాంకిడి తహసిల్దార్ రియాజ్ అలీ, ఎస్. ఐ. ప్రశాంత్, ఉపాధ్యాయులకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సరిహద్దు వద్ద వాహన తనిఖీలు పకడ్బందీగా చేపట్టాలి- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 19 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్రంలో సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అదనంగా ఇస్తున్నందున ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం రాష్ట్రంలోకి రాకుండా ఏర్పాటు చేసిన రాష్ట్ర సరిహద్దు వద్ద వాహన తనిఖీలు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లాలోని వాంకిడి మండలంలో రాష్ట్ర సరిహద్దు వద్ద జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేసిన పోస్టును ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న రెవెన్యూ, పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, 24 గంటలు బదిలీల వారీగా విధులు నిర్వహించాలని తెలిపారు. రాష్ట్రంలో సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఉన్నందున ఇతర రాష్ట్రాల నుండి తరలించే అవకాశం ఉంటుందని, ఈ చర్యను నిరోధించేందుకు అధికారులు విధులు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. జిల్లా నుండి పత్తితో వెళ్లే వాహన పత్రాలు క్షుణ్ణంగా పరిశీలించాలని, అనుమతి లేని వాహనాలను సరిహద్దు దాటకుండా నియంత్రించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రియాజ్, వాంకిడి ఎస్.ఐ. ప్రశాంత్, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య - కడెం మండల విద్యాధికారి

**కడెం,నవంబర్ 19, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ పాఠశాలల్లోనే అనుభవాగ్నులైన ఉపాధ్యాయులు



విద్యాబోధనను చేస్తారని, ప్రభుత్వ బదులులలోనే తమ పిల్లలను చేర్పించాలని మండల విద్యాశాఖ అధికారి షేక్ హుస్సేన్ అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం కడెం మండలంలోని పాండవపూర్ తాండ గ్రామంలో ప్రైవేటు ఓ ఇంట్లో ప్రభుత్వ పాఠశాలను 30 మంది విద్యార్థులు, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాండాపూర్ తండా,కాశిగూడ 2 గ్రామాలలో ప్రభుత్వ పాఠశాల లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు రాజేష్ నాయక్ జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకువెళ్లగా జిల్లా అధికారి సోమవారం రోజున గ్రామాన్ని సందర్శించి పాఠశాల ఏర్పాటు చేస్తానని అన్న హామీ మేరకు మంగళ వారం ఓం సాయి అనే రెగ్యులర్ టీచర్ను నియమించి , ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఓ ప్రైవేటు ఇంట్లో ప్రారంభించినట్లు తెలిపారు. తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలకు పంపించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని కోరారు. అనంతరం విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం రమేష్, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు సిలివేరి లక్ష్మీ నర్సయ్య, నాయకులు రాజేందర్ నాయక్, గ్రామ పెద్దలు , తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దు - ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**జన్నారం, నవంబర్ 19, సూర్య మేజర్ న్యూస్ :**

ఆరుగాలం కష్టించి పండించిన వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. రాంపూర్, తిమ్మాపూర్, తపాలాపూర్, రోటి గూడెం, పొనకల్, రేండ్లగూడ, దేవుని గూడ, కవ్వాల్, మొర్రిగూడ, తదితర గ్రామాలలో డిసిఎంఎస్ ఐకెపి సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాలను వెడ్మ బొజ్జు పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బొజ్జు పటేల్ రైతులనుద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నల అభివృద్ధి కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, రైతులు నష్టపోకూడదు అనే ఉద్దేశంతో ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా ఇందిరా క్రాంతి పథకం ద్వారా మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మహిళలు ముందుండి ధాన్యాన్ని కొనుగోలు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. పొనకల్ మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన ఐకెపి లక్ష్మణస్వామి గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మహిళలతో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కొద్దిసేపు మాట్లాడారు. రైతన్నల కోసం మహిళలు సైతం ముందుకు రావడం హర్షించదగ్గ విషయం అన్నారు. అనంతరం కిష్టాపూర్ లో ఆరోగ్య ఉపకేంద్రం నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమాలలో ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డి, ఐకెపి ఎపిఎం బుచ్చన్న, పొనకల్, చింతగూడ సహకార సంఘం చైర్మన్ లు మాసం అల్లం రవి, నాసాని రాజన్న, మండల కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు ముజాఫర్ అలీఖాన్, మేకల మాణిక్యం, జిల్లా మండల నాయకులు మిక్కిలినేని రాజశేఖర్, మచ్చ శంకరయ్య, సయ్యద్ ఇసాక్, సయ్యద్ ఫసియుల్లా, దాముఖ కరుణాకర్, మామిడిపల్లి ఇందయ్య, దుమాల్ల రమేష్, ముత్యం రాజన్న, కంప సుధీర్ కుమార్, అజార్, సోహెల్ షా ఖాన్, పద్మారావు, దాసరి లక్ష్మీనారాయణ, మల్క లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.



## సర్వేకు వచ్చిన వారికి ప్రజలు పూర్తి సమాచారాన్ని తెలియజేయాలి

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, విద్య,



ఉపాధి, రాజకీయ, మరియు కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమం మంగళవారం రోజున ఖానాపూర్ పట్టణంలోని శాంతినగర్ కాలనీ 9వ వార్డులో మరియు 12వ వార్డు సుభాష్ నగర్ కాలనీలలో నిర్వహించారు. ఈ సర్వేను సంబంధిత అధికారులు సిపిఓ జీవరత్నం తో కలిసి ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే నిర్వహిస్తున్న అధికారులు కుటుంబ సభ్యుల వివరాలను దరఖాస్తు ఫారం లో నమోదు చేసేటప్పుడు ఎటువంటి తప్పులు రాయకుండా చూసుకోవాలని తెలిపారు. ప్రజలు సర్వేకు వచ్చిన అధికారులకు సహకరించి, కుటుంబ సభ్యుల వివరాలను తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో కౌన్సిలర్ నాయకులు కుర్మా శ్రీనివాస్ , షబ్బీర్ పాషా , మున్సిపల్ కమిషనర్ మనోహర్ , ఎంపీడీవో సునీత , ఎంపీఓ రత్నాకర్ రావు , నాయకులు పానుగంటి రాజేందర్ , వార్డుల స్పెషల్ ఆఫీసర్స్, మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన స్నేహితుని కుటుంబానికి ఆర్థిక చేయూత


**రామకృష్ణాపూర్, నవంబర్ 19, సూర్య మేజర్ న్యూస్.**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల సివి రామన్ ఉన్నత పాఠశాలలో 2009 బ్యాచ్ లో పదవ తరగతి వరకు తమతో కలసి చదువుకున్న చిన్ననాటి మిత్రుడు కొంకంటి శ్రీనివాస్ కాలేయం వ్యాధితో బాధపడుతూ కరీంనగర్ లోని అపోలో రిచ్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ ఈనెల 11వ తేదీన మరణించగా తన స్వగ్రామం లో అంత్యక్రియలు చేశారన్న విషయం తెలుసుకొని తనతో కలిసి చదువుకున్న మిత్రులందరు 17వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని వారి స్వగ్రామం వెళ్లి స్నేహితుని కుటుంబానికి అందించడం జరిగింది.

## ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా చేపట్టాలి- ఎంపీడీఓ రాజేశ్వర్

**మందమర్రి, నవంబర్ 19, సూర్య మేజర్ న్యూస్.**

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహిస్తూ కుటుంబ వివరాలు సేకరించాలని ఎన్యుమరేటర్లకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్ సూచించారు. ఇంటింటి సర్వేలో భాగంగా మంగళవారం మండలంలోని వెంకటపూర్, మామిడిగట్టు, పొన్నారం గ్రామ పంచాయతీలలో చేపట్టిన సర్వేను ఆయన పరిశీలించి ఎన్యుమరేటర్లు చేపట్టిన సర్వే, కుటుంబ సర్వే పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ ఆర్థిక స్థితిగతులు, కుటుంబ సభ్యుల సంఖ్య, సామాజిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వేను ఎన్యుమలేటర్లు అంకితభావంతో పనిచేసి సర్వేను పూర్తి చేయాలని సూచించారు. మండల వ్యాప్తంగా గ్రామాల్లోని ప్రతి ఇంటికి ఎన్యుమరేటర్లు వచ్చి సర్వే నిర్వహిస్తారన్నారు. గ్రామస్థులు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి పాస్ పుస్తకాలు అందుబాటులో ఉంచుకోవాలని, సర్వే సిబ్బందికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. అలాగే ఆయా గ్రామాలలోని నర్సరీలను ఎంపీడీఓ రాజేశ్వర్ సందర్శించి నర్సరీలో మొక్కలపెంపకంపటిష్టంగాచేపట్టి వాటిని సంరక్షించాలని, మొక్కలకు నీరు సమృద్ధిగా పట్టించాలని, మొక్కల సంరక్షణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని వనసేవక్ లను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది, ఎన్యుమరేటర్లు,ఉపాధిహామీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## లగచర్ల సంఘటనలో గిరిజనులపై పెట్టిన కేసులను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి

**కడెం,నవంబర్ 19, సూర్య మేజర్ న్యూస్ :**



లగచర్ల అమాయక గిరిజనులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఆలిండియా ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర కార్యదర్శి భూక్య కిషన్ నాయక్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో భూక్య కిషన్ నాయక్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం లోని దుద్యాల మండలం లగచర్ల తండా రాగి తండా మైసమ్మ గడ్డ తండా గ్రామాలలోని గిరిజన లంబాడీలు సాగు చేసుకుంటున్నా 1900 ఎకరాల భూమిని ఫార్మసీ ఏర్పాటు కోసం ప్రభుత్వం నిరుపేద గిరిజనులైన లంబాడీల భూమి సేకరించడం పట్ల అక్కడి గిరిజనులు కేవలం తమ జీవన ఉపాధి కోల్పోతామనే భయంతో మాత్రమే భూమిని సేకరించకుండా ప్రభుత్వ అధికారులకు అడ్డుపడ్డారన్నారు. జరిగిన సంఘటనలో రియల్ స్టేట్ వ్యాపారులు రైతుల ముసుగులో ఎస్సీ, ఎస్టీ, బీసీలను లంబాడీలను రెచ్చగొట్టి ప్రభుత్వ అధికారులపై చట్ట వ్యతిరేకంగా తిరగబడే లాగా ఉసిగొల్పారాన్నారు. అభం శుభం తెలియని అమాయక గిరిజనులు రియల్ ఎస్టేట్ వ్యాపారుల మాయ మాటలు నమ్మి కొంత దూకుడుగా ప్రవర్తించినది వాస్తవమే అయినా ప్రభుత్వం ప్రజలను దృష్టిలో ఉంచుకొని పెద్ద మనసుతో మానవ దృక్పథంతో లంబాడి గిరిజనులను ఎస్సీ ఎస్టీలను ఈ కేసు నుండి విముక్తి కల్పించాలని భుక్య కిషన్ నాయక్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు .ఈ కేసులో 32 మంది పై కేసులు బుక్కు చేసి జైలుకు పంపారు అందులో ఇద్దరు మహిళలు కూడా ఉన్నారన్నారు. ఈ కేసుల నుండి ప్రభుత్వం పునరాలోచించాలని ప్రభుత్వాన్ని కిషన్ నాయక్ కోరారు. అదేవిధంగా పేదల భూములను సేకరించే ప్రక్రియ ప్రభుత్వానిది తప్పనిసరి అయితే బాధిత ఎస్సి, ఎస్టీ గిరిజన రైతులకు నష్టపరిహారం వారి సంతృప్తి మేరకే ఇచ్చి వారి కుటుంబంలో చదువుకున్న వారికి ఉద్యోగ అవకాశాలను కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వానికి బుక్య కిషన్ నాయక్ విజ్ఞప్తి చేశారు. ఇందులో పలువురు పాల్గొన్నారు.

## సమస్యలుంటే సమాచారం ఇవ్వాలి

### -జిల్లా బాలల సంరక్షణ అధికారి మహేష్

**వాంకిడి నవంబర్ 19,సూర్య మేజర్ న్యూస్**

వసతిగృహ విద్యార్థినులు ఎలాంటి సమస్యలు ఉన్నా ఆధైర్య పడకుండా చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నంబర్ 1098కి ఫోన్ చేసి సమాచారం అందించాలని జిల్లా బాలల సంరక్షణ అధికారి బుర్ల మహేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వంటగది, పరిసరాలను పరిశీలించారు. నిత్యం పారిశు ద్ధ్య పనులు నిర్వహిస్తూ పిల్లలకు ఆరోగ్యకరమైన వాతావరణంలో బోధన అందించాలని సిబ్బందిని సూచించారు. ఇటీవల జరిగిన సంఘటనను దృష్టిలో పెట్టుకుని భోజనం, త్రాగు నీరు విషయంలో జాగ్రత్తలు పాటించాలని, వంట గది పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. విద్యార్థులతో, సిబ్బందితో వేరు వేరుగా మాట్లాడి విద్యార్థుల అస్వస్థతకు గల కారణాలపై విచారణ చేపట్టారు. నిమ్స్ లో చికిత్స పొందుతున్న విద్యార్థిని శైలజ గురించి వివరాలు తెలుసుకున్నారు. ఆహారం విషయంలో, బోధన విషయంలో ఎలాంటి సమస్యలు తలెత్తినా తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. మాచారం ఇచ్చిన విద్యార్థినుల వివరాలు గోప్యంగా ఉంచుతామని, తదుపరి సమస్యలు పరిష్కరెస్తామని తెలిపారు. ఆయన వెంట సోషల్ వర్కర్ డోంగ్రి ప్రవీణ్ కుమార్, సూపర్వైజర్ పితాంబర్, తదితరులు పాల్గొన్నారు.



## అనుశ్రీ పుస్తక ఆవిష్కరణ

**నిర్మల్,నవంబర్ 19,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా నర్సాపూర్ మండలంలోని అర్లి(కే) గ్రామానికి చెందిన సిందే శ్రీకాంత్ రచించిన అనుశ్రీ పుస్తకాన్ని కలం స్నేహం వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీమాన్ గోపాల్ ఆచార్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కలం స్నేహం జాతీయ ఉపాధ్యక్షులు హరి రమణ, అడ్మిన్ బృందం స్వర్గం గీతా శ్రీ,జ్యోతి వైద్య, ,అనిలా,నిర్వాహకులు




జిల్లా అధ్యక్షులు దేవి ప్రియ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు కడారి దశరథ్,కొండూరు పోతన్న,కవులు బొందిడి పురుషోత్తం,తోట గంగాధర్,రాజేశ్వరి,హైదర్,అఖిలేష్,సృజన్,సాయికుమార్,వివిధ జిల్లాల కవులు,కవయిత్రులు,కళాకారులు, సాహిత్యాభిమానులు పాల్గొన్నారు.

## నూతన వ్యవసాయ అధికారికి ఘన సన్మానం

**తిర్యాణి నవంబర్ 19 సూర్య మేజర్ న్యూస్**

తిర్యాణి మండల నూతన వ్యవసాయ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన వినయ్ ని మంగళవారం రోజున తిర్యాణి పిఎసిఎస్



చైర్మన్ చుంచు శ్రీనివాస్ వైస్ చైర్మన్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కోట్నక గణపతి విద్యాసాగర్, బోజ్జి రావు,మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

### కామ్రేడ్ కట్ల గంగన్న

## ఆశయాలను కొనసాగిద్దాం

### - సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు

**కడెం,నవంబర్ 19, సూర్య మేజర్ న్యూస్ :**

కామ్రేడ్ కట్ల గంగన్న ఆశయాల వెలుగులో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఖానాపూర్ డివిజన్ కార్యదర్శి సునకారి రాజేష్ పిలుపునిచ్చారు. మంగళవారం కడెం మండలంలోని అంబరి పేట గ్రామంలో కామ్రేడ్ కట్ల గంగన్న వర్ధంతి సభలో ఆయన మాట్లాడుతూ, భూమి భుక్తి విముక్తి కోసం అనేక మంది విప్లవ వీరులు తమ ప్రాణాల్ని తృణప్రాయంగా అర్పించారని అన్నారు. తెలంగాణ ప్రజా సాయుధ పోరాటం లో అమరుడు దొడ్డి కొమరయ్య మొదలుకొని లింగన్నవరకు వేలాదిమంది ఈ నేల కోసం సమ సమాజం కోసం అమరులయ్యారని వారందరికీ జోహార్లు తెలుపుతున్నామన్నారు. నూతన ప్రజాస్వామిక విప్లవ పోరాటంలో ప్రజలు నిలబడి పోరాటం చేయాలని, ఇప్పుడు పాలకవర్గ ప్రజా వ్యతిరేక ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు దుర్గం లింగన్న, గజ్జన్న, శంకర్, కట్ల రాజన్న, కట్ల వెంకన్న, శంకర్, కట్ల సాగర్, మద్దినేని చిన్న రాజన్న, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## పులి బెడద నుండి రైతులకు రక్షణ కల్పించాలి

జైనూర్ నవంబర్ 19 సూర్య మేజర్ న్యూస్

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న అటవీ ప్రాంతం లోని రైతులకు ప్రజలకు పులి బెడదా నుండి రక్షణ కల్పించాలని జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మేత విశ్వనాథ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన కార్యాలయంలో ఏర్పటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు పంట చేతికొచ్చిన సందర్భం లో



కూలీలు దొరకక ఇబ్బందులు పడుతున్న సమయంలో పులి భయంతో మరింత నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. పంట పొలాలకు వెళ్లాలంటే భయం ఆందోళన చెందుతున్నారన్నారు.

జిల్లాలోకి వస్తున్న పులులను అటవీ శాఖ అధికారులు కట్టడి చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే మండలంలోని రాసిమెట్ట, భుసిమెట్ట, సరిహద్దులో పులి దాడి లో ఓ ఆవు చనిపోయింది. తక్షణమే పులి జాడ కనుక్కొని రైతులకు రక్షణ కల్పించాలని పేర్కొన్నారు..ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## బెల్లంపల్లిలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

### - పేదల పెన్నిధి ఇందిరా గాంధీ.

### - ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి

**బెల్లంపల్లి, నవంబర్ 19, సూర్య మేజర్ న్యూస్:**

దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ పేదల పెన్నిధి అని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి తెలిపారు. ఇందిరా గాంధీ 107వ జయంతి సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో మంగళవారం నిర్వహించిన ఇందిరా గాంధీ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని




ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వినోద్ మాట్లాడుతూ దేశంలో తొలి మహిళ ప్రధాన మంత్రిగా పనిచేసిన ఇందిరాగాంధీ గరీబ్ హటావో నినాదం తీసుకువచ్చి పేద ప్రజల సంక్షేమానికి ఎంతో కృషి చేశారన్నారు. ఆమె ఆశయాల సాధన కొరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ముచ్చర్ల మల్లయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత, మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిలుముల శంకర్, మునిమంద రమేష్ ,రొడ్డ శారద, బండి ప్రభాకర్ యాదవ్ ,నాతరి స్వామి, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ ఆశయాలని కొనసాగించాలి

**కడెం,నవంబర్ 19, సూర్య మేజర్ న్యూస్ :**

మన దేశ మొట్ట మొదటి మాజీ ప్రదాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కడెం మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతు ఇందిరమ్మ హయాం లో దేశ అభివృధి జరిగిందని అన్నారు. గరీబ్ హటావో అనే నినాదం తొ ముందుకు వెళ్ళి దేశ ప్రగతి కి తోడ్పడిన మహ నాయకురాలు అని వారు అన్నారు. ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పొద్దుటూరి సతీష్ రెడ్డి , మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేష్ యాదవ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దుర్గా భవాని, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వాజీద్ ఖాన్, రహీం , టి రమేష్ , రఫిక్ , బొడ్డు గంగన్న, దుర్గం రాజేష్, ఇందూర్ లచ్చన్న, శంకర్, ధర్మయ్య , రామ్ రెడ్డి, రాజన్న, రాజేశ్వర్ , గంగాధర్ , బ్రహ్మ చారి , తదితరులు పాల్గొన్నారు.

సూర్య
నేటి దినపత్రిక
బుధవారం 20 నవంబర్ 2024

## ఘనంగాఝాన్సీ లక్ష్మీబాయిని జయంతి

**ముధోల్,19నవంబర్, సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన ముధోల్ లోని శ్రీ అక్షర పాఠశాలలో ఝాన్సీ



లక్ష్మీబాయి జయంతి వేడుకలను ఘనంగా మంగళవారం జరుపుకున్నారు.ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డైరెక్టర్ జరికోట్ సుభాష్ మా ట్లాడుతూ ఝాన్సీ లక్ష్మీబాయి ధైర్య సాహసాలు దృఢత్వం కలిగిన వీరనా రీగా పేరుపొందిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఝాన్సీ లక్ష్మీబాయి మన జాతి కోసం చేసిన అంకితభావా న్ని స్మరించుకుందామని పేర్కొన్నారు. అంతకుముందు ఆరవ తరగతి విద్యా ర్థిని స్రవంతి ఝాన్సీ లక్ష్మీబాయి వేష ధారణ వేసి అద్భుతమైన ప్రసంగాన్ని వినిపించింది. ఈ కార్యక్రమంలో ఉపా ధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే కార్మిక సంఘాల ఎన్నికల్లో మజ్దూర్ యూనియన్ ను గెలిపించండి

### - సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ అసిస్టెంట్ డివిజనల్ సెక్రెటరీ చిలుకు స్వామి పిలుపు.

**బెల్లంపల్లి, నవంబర్ 19, సూర్య మేజర్ న్యూస్:**

డిసెంబర్ 4,5 తేదీల్లో సౌత్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ డివిజన్ లో జరిగే రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు సంఘం ఎన్నికల్లో దక్షిణ మధ్య రైల్వే మద్దూర్ యూనియన్ కు కార్మికులు ఓట్లు వేసి



గెలిపించాలని సౌత్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ డివిజన్ అసిస్టెంట్ సెక్రటరీ చిలుకు స్వామి పిలుపునిచ్చారు. మంగళవారం బెల్లంపల్లి పట్టణంలోని రైల్వే స్టేషన్ లోని పలు విభాగాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఆయన మాట్లాడారు. రైల్వేలో ప్రవేట్ అన్నకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను రైల్వే కార్మికులు తిప్పి కొట్టాలంటే రైల్వే మజ్దూర్ యూనియన్ కు ఓట్లు వేసి గెలిపించాలన్నారు. కార్మిక రైల్వే కార్మికుల పరిష్కారమే ధ్యేయంగా తమ సంఘం దేశవ్యాప్తంగా పనిచేస్తుంది అన్నారు. బెల్లంపల్లి బ్రాంచ్ పరిధిలోని కార్మికులు డిసెంబర్ 4, 5 తేదీల్లో జరిగే రైల్వే గుర్తింపు కార్మిక సంఘాల ఎన్నికల్లో తమ సంఘానికి ఓట్లు వేయాలన్నారు.ఈ ఎన్నికల ప్రచారంలో సంఘం బెల్లంపల్లి బ్రాంచ్ చైర్మన్ ఎస్ నాగరాజు,సెక్రెటరీ జి సాంబశివుడు, సంఘం నాయకులు వంజరి వెంకటేష్, అడిగొప్పల మురళి, వనపర్తి వెంకటేష్, మేరుగు ధనంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతతో కూడిన నిర్మాణాలు చేపట్టాలి

**మందమర్రి, నవంబర్ 19, సూర్య మేజర్ న్యూస్.**

పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఓర్రేగడ్డ నుండి రైల్వే స్టేషన్ రోడ్డు వరకు డెబ్బై ఎనిమిది లక్షల రూపాయలతో చేపడుతున్న సిసి రోడ్డులో నాణ్యత లోపం బహిరంగగా కనిపిస్తుందని జనసేన పార్టీ మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ & ఉమ్మడి అదిలాబాద్ జిల్లా నాయకులు మాయ రమేష్ ఆరోపించారు. ఈ మేరకు జనసేన పార్టీ జిల్లా నాయకులు మాయ రమేష్, అసది సురేష్, యాదగిరి ప్రసాద్, మహేందర్ ల ఆధ్వర్యంలో మంగళవారం మందమర్రి మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు కు నిరంతరం అధికారుల పరవేక్షణలో నాణ్యతతో కూడిన నిర్మాణాలు చేపట్టాలని వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మందమర్రి మున్సిపాలిటీలో అభివృద్ధి పేరిట జరుగుతున్న రోడ్లు, డ్రైన్లు నిర్మాణాలలో నాణ్యత లోపం కనిపిస్తుందని, రోడ్డు నిర్మాణంలో వాడవాల్సిన గోదావరి ఇసుకకు బదులుగా వాగులోని ఇసుకను వాడుతున్నారని తెలిపారు. ఇట్టి సమస్య పై జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు అలాగే పంచాయతీ రాజ్ శాఖ వారికీ ఫిర్యాదు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజాధనంతో చేపట్టిన అభివృద్ధి పనులలో ప్రజలు భాగస్వామ్యమై నాణ్యతతో కూడిన పనులను ప్రజలు చేపించుకోవాలని, అందుకోసం ప్రజలకు జెనసేన పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారు తెలిపారు.

## ఘన సన్మానం

**ముధోల్,19నవంబర్, సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన ముధోల్ లోని కుల గణన సర్వే ఎన్యూమేటర్ పోశెట్టిని గ్రామస్తులు మంగళవారం శాలువా తో ఘనంగా




సన్మానించారు. ఈ సంద ర్భంగా గ్రామం లోని మూడో వార్డులో ప్రతి రోజు ఇంటింటికి తిరుగుతూ పూ ర్తిస్థాయిలో కులగణనసర్వేలో ప్రజ ల నుండి పూర్తి స్థాయిలో వివరాలను సేకరించారు. దీనికి సహకరించిన గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యులు ఎం ఏ అజిజ్, ఆయాజ్, ముజఫర్,బాబాయ్, జాబిఖాన్, మసూద్ తో పాటు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే రామారావు పటేల్‌కు గ్రామస్తుల ధన్యవాదాలు

**ముధోల్,19నవంబర్, సూర్య మేజర్ న్యూస్**

తమ గ్రామానికి సోయా కొనుగోలు కేం ద్రం, పీఏసీఎస్ గోదాం లో వోల్టేజ్ కొర కు 25 కే.వి ట్రాన్స్ఫర్ ను మంజూరు చేసిన ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ కు అష్ట గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇటీ వలే మండలంలోని బోరిగాం గ్రామం లో సోయా కొనుగోలు కేంద్రానికి ఎమ్మె ల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. దీంతో అష్ట గ్రామస్తులు సోయ కొనుగో లు



కేంద్రాన్ని తమ గ్రామంలో ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు విన్నవించుకు న్నారు. స్పందించిన ఎమ్మెల్యే డీసీఎం ఎస్ అధికారులను కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ఆదేశించారు.పి ఎసిఎస్ గోదాంలో కరెంట్ వోల్టేజ్ ఇ బ్బంది ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసు కువచ్చారు. దీంతో ఎమ్మెల్యే తక్షణమే రెండు స్తంభాలను ఏర్పాటు చేయించి భవిష్యత్తులో సమస్య రాకుండా 25 కే.వీ ట్రాన్స్ఫర్ మంజూరు చేయించా రు. ఈ సందర్భంగా ఆష్ట గ్రామ రైతు లు, గ్రామస్తులు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసిన కానిస్టేబుల్ రాజు

**భైంసా టౌన్,నవంబర్ 19,సూర్య మేజర్ న్యూస్**

అనిత బాయి అనే పేషంట్ కు గవర్నమెంటు ఏరియా హాస్పిటల్ లో ఆపరేషన్ కోరకు రక్తము అవసరము ఉండగా డాక్టరు కాశీ నాథ్ చెప్పగానే పోలీసు వ్యవస్థ లో డ్యూటీ చేస్తూ తన వంతు సమాజం కోసం సేవ చేస్తూ డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ రాజు స్పందించి



రక్తనిధి కేంద్రానికి వచ్చి తన అమూల్యమైన ఓ పాజిటివ్ రక్తము ఇచ్చి ఒక నిండు ప్రాణాన్ని కాపాడడం జరిగింది.రక్తం ఇచ్చిన దాత రాజుకు రోగి బంధువులు, ఆసుపత్రి సిబ్బంది,బ్లడ్ బ్యాంక్ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## వ్యవసాయ అధికారికి సన్మానం

**పెంబి, నవంబర్ 19,సూర్య మేజర్ న్యూస్:**

ఇటీవల పెంబి మండల వ్యవసాయ అధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన నవీన్ ను మండల తాజా మాజీ సర్పంచులు మండల కేంద్రంలోని రైతు వేదికలో ఘనంగా సత్కరించారు.తానాజీ, మహేందర్, సుదర్శన్,రాజు,ట్రైబల్ యఫ్.పి.ఓ చైర్మన్ జైహింద్ రెడ్డి,ప్రెసిడెంట్ టీ. ఇటిక్యాల యూత్ ప్రెసిడెంట్ సబీర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## మాలల సింహ గర్జన వాల్ పోస్టర్ల విడుదల

**బోథ్, నవంబర్ 19,సూర్య మేజర్ న్యూస్**

డిసెంబర్ ఒకటిన హైదరాబాద్ లోని జింఖానా గ్రౌండ్లో మాల అనుబంధ కులాలతో జరగబోయే మాలల సింహ గర్జన వాల్ పోస్టర్లు బోథ్ మండల కేంద్రం లో విడుదల చేశారు.ఈ సందర్భంగా బోథ్ మండల కేంద్రంలో మాలల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎల్కరాజు మాట్లాడుతు డిసెంబర్ ఒకటవ తారీఖున జరగబోయే మాలల సింహ గర్జన కార్యక్రమానికి పెద్ద మొత్తంలో వచ్చి ప్రభుత్వానికి తమ డిమాండ్లను తెలియజేయాలని పిలుపునిచ్చారు. మండల మాల సంఘం ఆధ్వర్యంలో నూతన జిల్లా సంఘం సభ్యులకు ఘన సన్మానం చేయడం జరిగింది.

మాలల సంక్షేమ సంఘం జిల్లా నూతన అధ్యక్షులు కొప్పుల రమేష్ నూతన బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారి బోథ్ మండలానికి వచ్చిన శుభ సందర్భంగా అధ్యక్షులతో పాటు ఉపాధ్యక్షులు గౌరవాధ్యక్షులు మిగతా సభ్యులను మండల అధ్యక్షులు ఎల్క రాజు మండల నాయకులు షాలువాతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎలుకరాజు ప్రభాకర్ బోడ లక్ష్మణ్ మునేశ్వర్ సోమన్న బత్తుల రమేష్ బూర్తుల స్వామి కొత్తర్ల రాము ఉషన్న సుధాకర్ మొదలగువారు పాల్గొన్నారు.

## రిటైర్డ్ సింగరేణి కార్మికులు, మెడికల్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలి

**శ్రీరాంపూర్, నవంబర్ 19, సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణి సంస్థలో పనిచేసి పదవి విరమణ పొందిన కార్మికులు, మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన వారందరూ, మూడు నెలల లోపు, వారు పని చేసిన గనుల విభాగాలలో, సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని సింగరేణి యాజమాన్యం తెలిపినారు. దరఖాస్తు చేసుకోకపోతే వారికి మెడికల్ కార్డు జారీ చేయడం ఆలస్యం అవుతుంది, ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైతే మెడికల్ కార్డు లేక ఇబ్బంది పడతారని, కావున కార్మికులు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పతకాలు సాధించిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు

**మందమర్రి, నవంబర్ 19, సూర్య మేజర్ న్యూస్.**

కాగజ్ నగర్ పట్టణంలోని పటేల్ గార్డెన్స్ లో డ్రంకెన్ మార్షల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఈనెల 17వ తారీఖున నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీలలో మందమర్రి ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొని పలు పతకాలు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ సారా తస్నీం మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా పతకాలు సాధించినటువంటి విద్యార్థుల వివరాలను వెల్లడించారు. జ్ఞానిక( 6వ తరగతి) వెండి పతకం, శ్రేష్ట (9వ తరగతి) వెండి పతకం, కార్తికేయన్ ( 9వ తరగతి) కాంస్య పతకం, మణిదీప్( 9వ తరగతి) కాంస్య పతకం సాధించారని తెలిపారు. పతకాలు సాధించినటువంటి విద్యార్థులను, అలాగే కరాటే మాస్టర్ రంగు శ్రీనివాస్ ను పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.

## వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యం - పెంబి రైతులకు ఇబ్బందులు

**పెంబి, నవంబర్ 19,సూర్య మేజర్ న్యూస్:**

వ్యవసాయ అధికారులు నిర్లక్ష్యంతో పెంబి రైతులు పండించిన పంటను అమ్ముకోవడం ఇబ్బందిగా మారింది. పెంబి గ్రామంలో చుట్టు పక్కన ఉన్న వ్యవసాయ భూములలో రైతులు 1000 ఎకరాలలో 950 ఎకరాలు పత్తి పంట, 50 ఎకరాలలో వడ్లను పండిస్తే మండల వ్యవసాయ అధికారులు తారుమారుగా 950 ఎకరాలలో వడ్లను, 50 ఎకరాలలో పత్తి పంటను పండిస్తున్నట్లు ఆన్లైన్ లో నమోదు చేసినట్టు పెంబి రైతులు తెలిపారు. దీనిపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూన్నారు. పండిన పంటను అమ్మడానికి వెళ్తే ఆన్లైన్ లో చూపెట్టక పోవడం రైతులకు శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యామ్నాయం చూపిస్తామని చెప్పిన అధికారులు రోజులు గడిచిన సరైన గిట్టుబాటు ధరకు పంటను అమ్మడానికి మార్గం చూపకపోతున్నారని అంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రైతులకు కలిగిన ఇబ్బందిని తొలగించాలని కోరుతున్నారు.ఇందులో రైతులు పుప్పాల నర్సయ్య, భూమన్న, చింతకింది రాజేందర్, సల్ల రాము తదితరులు ఉన్నారు.

